కాంగ్రెస్ నైజాన్ని గుర్తించాలి..

'కాసాని'ని గెలిపించుకోవాలి

ఆధిపత్య రాజకీయాలకు చరమగీతం పాడుదామంటున్న బీసీ నేతలు

ఎంతోకాలంగా బీసీలను దగా చేస్తున్న కాంగ్రెస్ నైజాన్ని ఇకనైనా గుర్తించాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. కాంగ్రెస్ నేతల కుటిల, కుట్ర రాజకీయ తంత్రాలను బీసీలంతా తెలుసుకోవాలని బీసీ నేతలు సూచిస్తున్నారు. ఆధిపత్య రాజకీయాలకు చేవెళ్ల ఎన్నికల్లోనే చరమగీతం పాడాలని వారు పిలుపునిస్తున్నారు. బీసీలు తలెత్తుకుని బతకాలంటే రాజ్యాధికారం దక్కాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. పాలనలో బీసీలు తమ వాటా తాము పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ బాటలు వేస్తున్నదని నేతలు కొనియాడుతున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ మాత్రమే బీసీల గొంతుకగా నిలువగలరని, ఆయన్ని గెలిపించుకునేందుకు బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవాలని కోరుతున్నారు. అన్ని రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కినప్పుడే బీసీల అస్తిత్వం పెరుగుతుందని నేతలు వివరిస్తున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు బీసీలంతా సిద్ధంగా ఉండాలని నేతలు పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 10 (నమస్తే తెలంగాణ)

బీసీ నేతను గెలిపించుకుందాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేతను గెలిపించుకుంటేనే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు. గతంలో గెలిచిన ఇద్దరు నాయకులు బీసీలను పట్టించుకోలేదు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే బీసీల గొంతుకను పార్లమెంట్‌లో వినిపిస్తారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది.

- అశోక్‌గౌడ్, పెద్దవేడు(షాబాద్)

బీసీల సత్తా చూపెట్టాలి

ఎంపీ ఎన్నికల్లో బీసీలంతా తమ సత్తా ఏంటో ఓటు ద్వారా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక నాయకుడు సోషల్ మీడియాలో దమ్ముంటే మీ బీసీ నాయకుడిని గెలిపించుకోవాలని విసిరిన సవాల్‌ను బీసీలంతా గమనించి ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పనిచేయాలి. గ్రామాల్లో ఉన్న కుల సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి గెలిపించేలా కృషి చేయాలి.

- మల్లేశ్ ముదిరాజ్, చందనవెల్లి(షాబాద్)

బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం

కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో ఎవరు పని చేస్తున్నా వారికి ఈ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెబుతాం. బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు వెన్నంటి ఉంటాం. ఎన్నో ఎండ్ల నుంచి బీసీలను మభ్యపెట్టి కాలం వెళ్లదీస్తున్న అగ్రకులాల పప్పులు ఇక ఉడకవు.

- గొల్ల రాములు, బెన్నూరు, యాలాల మండలం

ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది

ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది. బీసీ వర్గాలు ఏకమై మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు తమ ఓటుని తేల్చి చెబుతున్నాయి. కాసానిని గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల దురహంకార మాటలకు త్వరలోనే సమాధానం చెప్తాం. మన బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిద్దాం.

- కందనెల్లి రాములు, ఎన్మేపల్లి, యాలాల మండలం

బీసీలు ఒక్కటి కావాలి

బీసీల ఓట్లు బీసీలకే వేయించాలి. బీసీలు ఒక్కటై మన సత్తా చూపించాలి. అహంకారపరులకు తగిన గుణపాఠం చెప్పాలి. చేవెళ్ల పార్లమెంట్‌లో అత్యధిక ఓట్లు బీసీలవే ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు మంచి అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతాయి.

- కరుణాచారి, విశ్వకర్మ సంఘం నాయకుడు

కాసానిని గెలిపించుకుందాం

చేవెళ్ల పార్లమెంట్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. బీసీలు చీలికలు పేలికలుగా విడిపోతే ఎప్పటికీ గెలువలేము. బీసీలందరినీ ఒక్క తాటిమీదకు తీసుకొచ్చి కాసాని నాయకత్వాన్ని బలపర్చుదాం. ప్రతి గడపకు పోయి బీసీల ఓట్లు కాసానికి వేసేలా ప్రచారం చేద్దాం. బీసీని గెలిపించుకోకపోతే మన ఆత్మగౌరవాన్ని మనమే దిగజార్చుకున్నవాళ్లమవుతాం.

- దిండు భూపేశ్‌గౌడ్ (గౌడ సంఘం నాయకుడు)

బీసీల ఐక్యతను చాటిచెప్పాలి

బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి బీసీల ఐక్యతను చాటిచెప్పాలి. ఇంతకు మించిన మంచి సమయం ఉండదు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలుపు కోసం మనందరం కృషిచేయాలి. ఈ ఎన్నికలతోనే బీసీ కులాల చైతన్యాన్ని ప్రదర్శించాలి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదాం. **- రాజు, ప్రశాంతినగర్ కాలనీ**

కాసాని గెలుపు ఖాయం

బీసీ నాయకుడిగా ఎంతో కాలంగా సేవలందిస్తున్న కాసాని గెలుపు ఖాయం. నిస్వార్థంగా సుదీర్ఘకాలంగా ఆయన ముదిరాజ్‌లు, బీసీల సమస్యలపై పోరాడుతున్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలి. అప్పుడే బీసీల అభివృద్ధికి గొంతుకగా ఆయన మరింత సేవలందించే అవకాశం ఉంటుంది. బీసీలు సామాజిక చైతన్యం దిశగా అడుగులు వేయాలి.

- రాఘవేంద్రాచారి, కొండాపూర్

బీసీల సమస్యలను పరిష్కరించే సమర్థుడు

బీసీలంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే తమ బలం బహిర్గతం అవుతుంది. బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల సమస్యలు తెలుసుకోవడంతో ముందుండి పరిష్కరించే సమర్థుడు. ఇలాంటి నాయకుడిని లోక్‌సభకు పంపితే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు.

- గుమ్మడి కుమార్, మైలార్‌దేవ్‌పల్లి

బీసీల పక్షపాతి కేసీఆర్

మాజీ సీం కేసీఆర్ బీసీల పక్షపాతి. బీసీల అభివృద్ధి కోసం పాటుపడుతూ వారిని ప్రోత్సహించేందుకు చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉన్నది. ఇలాంటి మంచి అవకాశం మరలా రాదు, అవకాశం వచ్చినప్పుడే మన బలం, బలగం చూపించుకోవాలి.

- రాముయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి

బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించి చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం అభినందనీయం. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపితే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించాలి.

- రాజేందర్, గురుదోట్ల, ధారూరు మండలం

బీసీలు ఏకతాటిపైకి రావాలి

బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎంపీలే. కాసానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నది. జ్ఞానేశ్వర్ ఎంపీగా గెలిస్తే చేవెళ్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

- వడ్డే ఎల్లప్ప, నాగసముందర్, ధారూరు మండలం

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తాం

చేవెళ్ల ఎంపీగా బీసీ బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించేందుకు తమ వంతు కృషిచేస్తున్నాం. కేంద్రంలో బీఆర్ఎస్ ప్రాముఖ్యతను చూపాలంటే ఎంపీ స్థానాలను గెలిపించుకోవాలి. దీనికిగాను తమ బీసీ నాయకుడిని గెలిపించుకునేందుకు కృషిచేస్తాం. సమస్యల పరిష్కారం పొందాలంటే బీసీ నేతను ఎంపీగా ఎన్నుకోవాలి. బీసీలంతా ఐక్యంగా ఉండాలి.

- కాంగారి బాలకృష్ణాగౌడ్, కులకచర్ల

కాసానిని గెలిపించాలి

బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగాలంటే బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలి. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో చాలాకాలంగా రాని అవకాశం బీసీలకు వచ్చింది. ఈ అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు సక్రమంగా అందాలంటే బీసీ నాయకుడు గెలువాలి.

- పర్వతాపురం అంజనేయులు, చెల్లాపూర్, కులకచర్ల మండలం

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ , మే 10: బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గడ్డిఅన్నారం డివిజన్‌లో పాదయాత్రతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించినట్లుగానే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీని అందించాలన్నారు. మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జక్కుల శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ రమేశ్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, యాద శంకర్, బుచ్చయ్య చౌదరి, సమ్ము రాములు, ప్రదీప్ గౌడ్, విక్కి గౌడ్, శివరాం, మహిళా నేతలు శైలజ, మల్లిక, విజయలక్ష్మి, పరమేశ్వరి, వాణి, లక్ష్మి, నాగమణి, ఉమ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ పరిధిలో..

మన్సూరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఇందిరానగర్‌కాలనీ నుంచి విజయశ్రీ కాలనీ, శుభోదయకాలనీ, చిత్రసీమకాలనీ, జడ్జెస్‌కాలనీ, సహారాస్టేట్స్‌కాలనీ, కమలానగర్, శైలజాపురికాలనీ మీదుగా మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, కొసనం వెంకట్‌రెడ్డి, కరణం శ్రీకాంత్, పోచబోయిన జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, రుద్ర యాదగిరి, అత్తాపురం రాంచంద్రారెడ్డి, పారంద నర్సింగ్‌రావు, సిద్ధగోని నర్సింహాగౌడ్, ఏలుకొండ రాంకోటి, జగదీశ్‌గౌడ్, చెంగల్ చంద్రమోహన్, విజయభాస్కర్‌రెడ్డి, కంచర్ల రాకేశ్‌రెడ్డి, ఆనంద్, నాంపల్లి బాల్‌రాజ్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ డివిజన్‌లో..

హయత్‌నగర్ : బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ హయత్‌నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని బూత్ నెంబర్ 241, 242లో యానాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు చండీస్‌రెడ్డి, అజయ్, చింటు, రాజశేఖర్, అనిల్, గని, రజిత, రాధిక, రేణుక పాల్గొన్నారు.

రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

వనస్థలిపురం: రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. శుక్రవారం సాహెబ్‌నగర్ నుంచి బీఎన్‌రెడ్డినగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగౌని సతీశ్‌కుమార్‌గౌడ్, అనిల్ చౌదరి, గడ్డం మల్లేశ్‌గౌడ్, గంగం శివ శంకర్, భిక్షపతి, రాజు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బీఎన్‌రెడ్డినగర్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్టారెడ్డి, పార్టీ శ్రేణులు

'కాసాని' గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి

కందుకూరు, మే 10 : చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం మండల పరిధిలోని సార్లరావులపల్లి, అన్నోజిగూడ గ్రామాల్లో ఆ పార్టీ మండల నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాసానిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల ఓటమి ఖాయమని పేర్కొన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి బీసీ నాయకుడిని గెలిపిస్తే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఆనేగౌని అంజయ్యగౌడ్, కాకి దశరథ ముదిరాజ్, ప్రవీణ్ నాయక్ గొర్రెంకల రామకృష్ణ, , గోవర్ధన్ నాయక్, డాక్టరు జంగయ్య, యా దయ్య, శ్రీనివాస్,వంశీ, శ్రీనివాస్, యాదయ్య,లక్ష్మణ్, రమేశ్, క్రిష్ణ, ప్రశాం త్,జంగయ్య, సత్త య్య, దాసు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..

ఆర్కేపురం : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్ కుమార్, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం..

ఆర్కేపురం: కాంగ్రెస్, బీజేపీలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో జనం విసుగెత్తిపోయారని, 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెం డ్యాల నగేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చిత్రలేఅవుట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురుతుందని ధీమావ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు మల్లేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

గ్రీన్‌హిల్స్ కాలనీలో..

ఆర్కేపురం : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపుతోనే చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గ్రీన్‌హిల్స్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో జనం విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు.



సార్లరావులపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సరూర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఆకుల అరవింద్, లోకసాని కొండల్‌రెడ్డి

ఎన్టీఆర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వల్లూరి రమేశ్

చిత్రలేఅవుట్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న పెండ్యాల నగేశ్

పైపులైన్ ధ్వంసం

హయత్‌నగర్, మే 10 : మున్సిపల్, జల మండలి శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తాగునీటి పైపులైన్ ధ్వంసమైందని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరికుంట వద్ద ధ్వంసమైన తాగునీటి పైపులైన్‌ను కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరికుంట నిండటానికి పై కాలనీల నుంచి వరద నీటి కాలువ ఉన్నప్పటికి అధికారులు మాత్రం తమ కమీషన్ల కోసం మరోపైపులైన్‌ను నిర్మిస్తున్నారని మండిపడ్డారు. హయత్‌నగర్‌లో ప్రధానంగా కుమ్మరికుంట, బాతుల చెరువులు ఉన్నప్పటికి వర్షపునీటితో కుమ్మరికుంట నిండిపోయి బాతుల చెరువులోకి అలుగు పారేదని వివరించారు. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాతుల చెరువులోకి ప్రత్యేకంగా పైపులైన్ నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు ధ్వంసమైన పైపులైన్‌కు మరమ్మతులు చేయించాలని లేదంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు బండారి భాస్కర్, పారంద మహేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ధ్వంసమైన పైపులైన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

గుడిసెవాసులకు నల్లాలు ఏర్పాటు చేయాలి

సైదాబాద్, మే 10 : సింగరేణి గుడిసెవాసులకు తాగునీటి నల్లాలను మంజూరు చేయాలని కోరుతూ బంజారా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొ ర్ర మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గుడిసెవాసుల నాయకులు శుక్రవారం జీఎం బలరామరాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొర్ర మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ వైశాలినగర్ రిజర్వాయర్ నుంచి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే తాగునీళ్లు సరిపోవటంలేదని, అదే విధంగా కిందిస్థాయి అధికారులు, ట్యాంకర్ల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీళ్లు సరిపోయేంతగా ట్యాంకర్ల ట్రిప్పులను పెంచాలని కోరారు. అనేక ఏళ్లుగా ఉంటున్న గుడిసెవాసులకు నల్లాలను మంజూరుచేసి గుడిసెవాసుల తాగునీటి కష్టాలను తొలగించాలని తాము అధికారులకు విన్నవించుకున్నామని అధికారులు సానుకూలంగా స్పం దించారని ఆయన పేర్కొన్నారు. నాయకులు సక్రిబాయి, గణేశ్‌నాయక్, దేవుల నాయక్, శాంతిబాయి, హుసేని బాయి, రామ్ నాయక్, దేవానాయక్ పాల్గొన్నారు.



జీఎం బలరామరాజుకు వినతి పత్రం అందజేస్తున్న మోతీలాల్ నాయక్

హఫీజ్‌బాబా నగర్‌లో కార్డన్ సెర్చ్

సైదాబాద్, మే 10 : సౌత్‌ఈస్ట్ డీసీపీ, చాంద్రాయణగుట్ట ఏసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హఫీజ్‌బాబానగర్‌లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 110 మంది పోలీసులు పాల్గొని సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన అనుమతి, గుర్తింపు పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను స్వాధీన పర్చుకున్నారు. సౌత్‌ఈస్ట్ అదనపు డీసీపీ స్వామి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న రౌడీషీటర్ల కదలికలు, వారి సత్ప్రవర్తనలపై ఆరా తీస్తున్నామని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీకి గుణపాఠం చెప్పాలి

మాట్లాడతున్న కిరణ్ కుమార్

కందుకూరు, మే 10 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని భారత్ జోడో అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ విస్సా కిరణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాలులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలేసి, అధికారం కోసం విద్వేశాలు రెచ్చగొడుతూ, సమాజాన్ని విచిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద నర్సింహ, గండు నర్సింహ, కొమ్ము తిరుపతి, స్వప్న, కొమ్మగాల్ల జంగయ్య, చందు, డేవిడ్,రాబార్ట్, జైపాల్, పెద్ద రామయ్య, భిక్షపతి, రాములు,క్రిష్ణ, శేఖర్,చెన్నయ్య, జగన్, మహేశ్, అంజయ్య పాల్గొన్నారు.

పీవీ రావుకు నివాళి

మన్సూరాబాద్, మే 10: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు జయంతిని శుక్రవారం ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద తెలంగాణ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగరి నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగరి నర్సింహారావు మాట్లాడుతూ మాలల అభివృద్ధి కోసం పీవీ రావు ఎంతో కృషి చేశారన్నారు. నాయకులు యాట సత్యనారాయణ, చింతపల్లి కాశీనాథ్, గద్దె శ్రీనివాస్, చేపూరి శంకర్, జగన్, శ్రీనివాస్, గాదరి లింగయ్య, మంచాల మారయ్య, పెరుమాండ్ల శంకర్, పంగరెక్క నరసింహ, కృష్ణ పాల్గొన్నారు.

'దోస్త్' సహాయక కేంద్రం ప్రారంభం

హయత్‌నగర్, మే 10 : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం కళాశాలలో ప్రత్యేకంగా జిల్లా